# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

సర్క్యులర్ నెం. 5/2024 తేది.15-05-2024

'మేడే శుభాకాంక్షలతో..

డియర్ కామ్రేడ్స్,

3వ వేజ్ రివిజన్‌పై ఆశించినంత చర్చలు జరుగట లేదు. రెండు యూనియన్‌లు ఇచ్చిన స్టాగ్నేషన్‌లను పరిశీలిస్తున్నామని మాత్రమే మేనేజ్‌మెంట్ చెప్పచున్నది. తదుపరి సమావేశము ఈ నెల చివరిలోగాని జూన్ 2024 మొదటి వారంలో జరుపుతామని మేనేజ్‌మెంట్ తెలియచేసింది. వి.ఆర్.ఎస్. తర్వాత మిగిలియున్న వారిలో రోజు రోజకు నిరాశ, నిస్పృహలు ఎక్కువవుతున్నాయి. ఇది మంచి పరిణామము కాదని నాయకత్వాలకు చెప్పాము. ఏది చెప్పినా, ఏది చేసినా పరిస్థితి చేయి జారిపోతుందనిపిస్తుంది. ఈ ఎన్నికల తర్వాత ఏమైనా మంచి జరుగుతుందని ఆశిద్ధాము. ఇందులో ఎవరిని నిందించినా ప్రయోజనం లేదు. బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ కుడా నిమ్మకు నీరెత్తనట్టుగా యున్నదనిపిస్తుంది. యూనియన్‌లలో ఏకాభిప్రాయములో గందర గోళముగా యున్నదనిపిస్తున్నదని నా అభిప్రాయము. చివరి స్టేజ్‌కి చేరుకున్న సమయంలో యూనియన్లు జాగ్రత్తపడకపోతే నష్టం కార్మికులని గుర్తించాలి. ఇంకా మొదటి స్టేజ్‌లోనే యున్నాము. మేనేజ్‌మెంట్/యూనియన్లు ఒప్పుకున్నాక డాట్‌కి పంపాలి. అక్కడేమి పరిస్థితి ఎలా వుంటుందో ఊహించలేము. ఎందుకంటే ఆ ఎన్నికల తర్వాత పరిస్థితలు ఎలా ఉంటాయని ఊహించగలమా? గెలిచిన పార్టీ నిర్ణయాలకు ఎదురుచూడాల్సి వస్తుంది.

2. ఇక ఏప్రిల్ 24 లో రావాలిసిన ఐ.డి.ఎ. పై స్పష్టత రావటము లేదు. సంబంధిత లేబర్ మినిస్ట్రీలో ఎంక్వరీ చేసినా స్పష్టత రావటమ లేదు. ఇదే అదనుచూసుకొని వాట్సప్ వీరులు / వీడియోలు రిలీజ్ చేస్తున్న మేధావులు క్రొత్త సమస్యలు సృష్టిస్తున్నారు. మరి వారు పరిస్థితిని అధిగమించటానికి ఏమైనా చేస్తున్నారా? అంటే అదీ లేదు. ఎదుటి వారిని నిందించటము, తక్కువగా వ్రాయటము / మాట్లాడటము వారికి ఒక హ్యాబీగా అయ్యిందనిపిస్తుంది. వాస్తవాలు విశ్లేశించకుండా, నిజాలు తెలుసుకోకండా గందర గోళాలు సృష్టించుట సరికాదని వారికి విజ్ఞప్తి.

3. 2000 తర్వాత బి.ఎస్.ఎన్.ఎల్.లో చేరిన ఉద్యోగుల ఆలోచనలు వేరుగా ఉన్నవి. కావున వారికి తగిన రీతిలో న్యాయం చేయుట యూనియన్ల బాధ్యత అని గుర్తించాలి. లేనిచో పరిణామాలు విపరీతంగా యుంటాయి జాగ్రత్త. జె.ఇ.ల రూల్-8/రూల్-9 ట్రాన్స్‌ఫర్‌ల విషయములో చాలా నిరుత్సాహముగా యున్నారు. ఎగ్జిక్యూటీవ్ వారికి మూడు సం॥లులకు ఒక సారి మొబైల్ సెట్స్ కొనటానికి ఆర్డర్లు వచ్చాయి. మరి అదే పద్ధతిలో పని చేస్తున్న జె.ఇ., సీనియర్ టి.ఒ.ఎ.(జి), టి.టి., ఎ.టి.టిల గూర్చి మేనేజ్‌మెంట్ వివక్షత చూపుచున్నదని స్పష్టమైంది. ఈ పరిణామాలపై కేంద్ర యూనియన్ మేనేజ్‌మెంట్‌కు నిరసన తెలియచేస్తూ అదే దామాషాలో అందరికి మొబైల్ సెట్స్ కొనటానికి ఆర్డర్లు ఇవ్వాలని కోరారు.

4. ఆర్. జె.సి.ఎం., నేషనల్ కౌన్సిల్‌లు నెలల తరబడి జరుగుట లేవు తప్పు ఎవరిదైనా కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించుటలో మేనేజ్ మెంట్ చొరవ చూపకపోవుట విచారకరము అందుకే ఫార్మల్ మిటింగ్ ఇవ్వాలని సి.జి.ఎం.ను కోరాము.

5. తేది. 02-05-2024న కార్పొరేట్ ఆఫీసు వారు జె.ఇ.(టి) 50% కోటా ఆన్‌లైన్ పరీక్ష నిర్వహిస్తామని తెలియచేసారు. పరీక్ష తేది, రిజిస్ట్రేషన్ల వివరాలు తర్వాత తెలియచేస్తారు. 2022 లో ఉన్న వేకెన్సీలను 2023 సం॥నికి కలిపి వేకెన్సీలు చూపించారు. ఖాళీలు 18 సర్కిల్‌లలో యున్నాయని చెప్పారు. మొత్తం ఖాళీలు 608 (ఒ.సి. -408, ఎస్సీ-130, ఎస్టీ - 70) పి.డబ్ల్యు.బి.డి. - 39. **ఇక మన సర్కిల్‌లో మొత్తం ఖాళీలు 26 (ఒ.సి - 18, ఎస్సీ -3, ఎస్టీ -5) పి.డబ్ల్యు.బి.డి.-3.**

6. మన సర్కిల్‌లో ప్యాన్ - ఆధార్ లింక్ కాని వారు ఇంకా (54) మంది ఉద్యోగులు వున్నారు. వీరిలో హెచ్.టి.డి.లో 27 మంది, నల్లగొండ టి.ఎ.లో 4గురు, సంగారెడ్డి టి.ఎ.లో 6 గురు, వరంగల్ టి.ఎ.లో 13 మంది మరియు సర్కిల్ ఆఫీసులో 4 గురు యున్నారు. కావున జిల్లా కార్యదర్శులకు విజ్ఞప్తి. ఇప్పటికే వారికి చాలా డబ్బుల రికవరి చేశారు. రాను రాను ఇంకా ఇబ్బందిగా యుంటుందని కార్పొరేట్ ఆఫీసు వారు చెప్పుచున్నారు. అందుకే ప్యాన్ - ఆధార్ లింక్‌లను పూర్తి చేయించాలని జిల్లా కార్యదర్శులకు విజ్ఞప్తి వివరాలు మీకు పంపించినాను.

7. గ్రూప్ టర్మ్ ఇన్సూరెన్స్ గూర్చి ఫిబ్రవరిలో రెండు సమావేశములు జరిగినవి. ప్రిమియమ్‌లలో పెద్దగా మార్పు లేకుండా ఎల్.ఐ.సి. తో ఒప్పందము జరిగింది. (01-03-2024 నుండి 28-02-2025) అదే విధంగా వాలంటరీ హెల్త్ ఇన్సూరెన్స్ సమావేశము 29-04-2024 న జరిగింది. కానీ దానిలో ప్రిమియన్‌లు ఎక్కువగా పెంచి చూపించారు. దానికి యూనియన్లు / అసోసియేషన్‌లు ఒప్పుకోలేదు. ఎన్.ఎఫ్.టి.ఇ. తరపున మన అభిప్రాయాన్ని చెప్పాము. అది ఏమనగా, ఎంప్లాయి చెల్లించాల్సిన ప్రిమియమ్‌లో 50% మేనేజ్‌మెంట్ పే చేయాలని చెప్పాము అది ఒక కొలిక్కి రాలేదు. తదుపరి జరిగే సమావేశములో చర్చ జరుగవచ్చును, గుర్తించాలి.

8. తేది. 04-02-2024 జరిగిన జె.ఇ.(టి) 50% కోటా పరీక్షలో, 2022 సం॥మునకు గాను ఉన్న ఖాళీలలో మన రాష్ట్రం నుండి 4 గురు అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు. వారికి సర్కిల్ యూనియన్ శుభాభివందనములు తెలియచేస్తుంది.

9. కా॥ ఒ.పి. గుప్తా గారి 102 వ జన్మదినోత్సవాన్ని మన సర్కిల్ లో అన్ని జిల్లాలలో ఘనంగా నిర్వహించారు. వారందరికీ సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియచేస్తుంది.

తేది. 01-05-2024 న 135 వ కార్మిక దినోత్సవాన్ని ఎక్కువ జిల్లా కేంద్రాలలో ఘనసీయంగా నిర్వహించారు. మరి " హే మార్కెట్ (చికాగో)లో అసువులు బాసిన వారందరికీ గణంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న వారందరికి పేరు పేరున విప్లవాభివందనములు.

భవదీయుడు

(ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి